# వేమిరెడ్డి దంపతులను కలిసిన సామ్నా

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సామ్నా ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కొవ్వూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డికి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లగా ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్. సామ్నా జిల్లా కార్యదర్శి ఏపీయూడబ్ల్యూజే కోశాధికారి జి. హనుకు. సామ్నా రాష్ట్ర ఉపాధ్యక్షుడు. విజయ్ కుమార్ ఈసీ మెంబర్ .గోపీనాథ్ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారావు సీనియర్ జర్నలిస్ట్ సింహపురి బాబు తదితరులు పాల్గొన్నారు.


# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

## నెల్లూరు జిల్లా

శనివారం 20 జులై, 2024. 4పేజీలు


# ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగ నిర్వహణ

- బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు
- అమరావతి నుంచి వర్చువల్‌గా వీక్షించిన సీఎం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మతసామరస్యానికిప్రతీకగానిలిచే నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకువందలఏళ్ల ఘన చరిత్ర ఉందని, భక్తుల అపార నమ్మకం. ప్రగాఢ విశ్వాసానికి నిదర్శనంగా రొట్టెల పండగ నిర్వహించడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగనుఅమరావతినుంచి వర్చువల్‌గా వీక్షించిన ముఖ్యమంత్రి, పండుగకు విచ్చేసిన భక్తులతో మాట్లాడారు. ముందుగా 2014నుంచి 2019వరకు తమ ప్రభుత్వ హయాంలో దర్గాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ సీఎంకి వివరించారు. రొట్టెల పండుగకు భారీగా భక్తులు విచ్చేస్తారని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలియజేశారు. భవిష్యత్తులో దర్గా అభివృద్ధికి తమ సహకారం అందించాలని ముఖ్యమంత్రిని మంత్రినారాయణ కోరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కొన్నివందల సంవత్సరాల క్రితం12 మంది అమరవీరులు ఈ పవిత్ర పుణ్యస్థలంలో ప్రాణ త్యాగాలు చేశారని, ఆవీరుల సమాధులు ఇక్కడ బారాషహీదులుగా ఏర్పాటయ్యాయని చెప్పారు. అప్పటి ఆర్కాట్ నవాబు తన భార్యకు ఆరోగ్యం బాగా లేనప్పుడు ఇక్కడ సమాధుల నుంచి మట్టిని తీసుకెళ్లి పూయగా ఆమె ఆరోగ్యం నయమైందని, అప్పుడు ఆయన ఒక రొట్టెను తీసుకొచ్చి పంచడంతో నాటి నుంచి రొట్టెల పండగ ప్రారంభమైనట్లు దర్గా ఔన్నత్యాన్ని ముఖ్యమంత్రి భక్తులతో పంచుకున్నారు. భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ఫెస్టివల్‌గా రొట్టెల పండుగను నిర్వహించేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం రొట్టెలు పట్టుకున్న ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గాలో ప్రార్థనలనిర్మాణాలకు 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత,శక్తి కారణంగా ఏడాదికి 10నుంచి 15లక్షలమందిరొట్టెలపండుగకు వస్తారని అన్నారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా హిందువులు కూడారొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చుకుంటారని అన్నారు.దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని. ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలాచూడాలని కోరుకుంటారనిఅదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షలమంది ఎంతో నమ్మకంగా జరుపుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్థనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకురాగా దాని కోసం 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని రొట్టెల పండుగకు వచ్చిన భక్తులను సీఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని దీని నుంచి బయట పడి సంపద సృష్టి జరగాలని సీఎం అన్నారు. సంపద సృష్టి జరిగితే మళ్లీ ఆ ఫలాలు పేదలకు సంక్షేమం ద్వారా పంచవచ్చని అన్నారు. ఖజానా నిండేలా దేవుడిని ప్రార్థిస్తూ రొట్టెలు మార్చుకోవాలని నేతలను కోరిన సీఎం. ప్రభుత్వ ఆదాయం పెరిగితే తిరిగి దాన్ని ప్రజలపైనే ఖర్చుపెడతామని చెప్పారు. రొట్టెల పండుగను రానున్న రోజుల్లో మరింత పెద్ద పండుగగా, ఘనంగా చేసుకుందామని భక్తులతో అన్నారు. విజయవాడ నుంచి వచ్చిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు. తమ కోరికలు తీరడంతో తాము రొట్టెలు మార్చు కొవడానికి వచ్చామని ఆమహిళలు చెప్పారు.భక్తుల కోసం మెరుగైన సౌక ర్యాలు కల్పించాలని అధికారులకు, మంత్రులకు సీఎం సూచించారు. భక్తులందరూ సంతోషంగా పండుగకు వచ్చారని సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనంరామనారాయణ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ,వేమిరెడ్డి ప్రశాంతి, కావ్య కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్,ఎస్పీ కృష్ణకాంత్, జేసీ సేదు మాధవన్, అడిషనల్ కమి షనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ దేవి కుమారి,టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,దర్గా ఫెస్టివల్ కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## కటారిపాలెంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ని పూర్తి చేయండి: సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నగరంలోని కటారి పాలెం లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేయండి సిపిఐ నగర్ సహాయ కార్యదర్శిసయ్యద్ సిరాజ్ డిమాండ్ చేశారు. కటారి పాలెం లోని ఎస్సి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయాలని నిరసన తెలిపిన సిపిఐ నాయకులుఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు నగర అభివృద్ధి లో భాగంగా సామాన్య మధ్యతరగతి ప్రజల కోసం అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నగరంలోని కటారి పాలెం లో ఉన్న దాదాపు ఒక 20 అంకణాల స్థలాన్ని ఎస్సీ కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించి నిర్మాణ పనులను ప్రారంభించారు పెద్ద పిల్లర్లు వేశారు. పనులు జరిగే సమయంలో ఎన్నికల రావడంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోయినాయి టిడిపి ప్రభుత్వం ఓడిపోవడం జరిగింది నూతనంగా అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాలలో ఈ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేయలేదు ఐదేళ్ల ముందు ఏ విధంగా అయితే పిల్లర్లతో పనులు ప్రారంభించారు ఇప్పుడు కూడా అలానే ఉంది రవ్వంత పని కూడా ముందుకు సాగలేదు కనుక 2024 ఎన్నికల తర్వాత మళ్లీ టీడీపీ అధికారంలోకి వచ్చింది నారాయణ మున్సిపల్ శాఖ మంత్రి కనుక మీ చేతులతో ప్రారంభించినఎస్సీ కమ్యూనిటీ హాల్ని మరలా మీ చేతులతోనే ఈ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసిస్థానిక ప్రజలకు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, షబ్బీర్, రియాజ్, వెంకటేశ్వర్లు, సర్దార్, షాకీర్, బాబయ్య, గౌస్, సురేంద్ర, రాజేష్, వెంకటేశ్వర్లు, ఆనంద్, మల్లీ,రవి పాల్గొన్నారు

# విద్యా కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: విడవలూరు మండలం అన్నారెడ్డి పాళెంలో విద్యా కిట్లను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పంపిణీ చేశారు. పభుత్వ ప్రోత్సహాకాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తాం అత్యుత్తమ బోధన ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వన్నె తేవాలాన్నారు. విడవలూరు మండలం అన్నారెడ్డి పాళెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులతో వున్న కిట్లు అందచేశారు. బడి ఈడు కొచ్చిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మిడ్ డే మిల్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, షూ లాంటి సదుపాయాలను సద్విని యోగం చేసుకోవాలని పిల్లల తల్లి తండ్రులకు సూచించారు. పిల్లల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నేటి బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అనంతరం స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిలక్ష్యాన్ని సహించేది లేదని నిత్యం ప్రజలకు అందుబాటులో వుండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు టిడిపి మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చిముకుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట కార్యనిర్వాహక కార్యదర్శి చిముకుల కృష్ణ చైతన్య మండల నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు అయ్యప్ప, సంగు హరి, చలం శెట్టి రవి, పెదమాల శేఖర్, పైడిగాని నాగేశ్వరరావు,పత్రి కరుణాకర్, సింహాద్రి నారాయణ, దద్దువులు కార్తీక్, మడపర్తి గోవర్ధన్ పాల్గొన్నారు

## టిడిపి మండలాధ్యక్షునికి పరామర్శ

**విశాలాంధ్ర- మనుబోలు:** మనుబోలు మండల టిడిపి మండల అధ్యక్షులు గాలి రామకృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం పిదూరుపాలెం ఆయన నివాసంలో రామకృష్ణారెడ్డిని వీరంపల్లి గ్రామ నాయకులు రవీందర్ రెడ్డి, యానాది నాయుడు నరేంద్ర, దగ్గువోలు రామిరెడ్డి తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా పలువురు టిడిపి నాయకులు,అధికారులు చరవాణిల ద్వారా పరామ ర్శించారు. మండల అధ్యక్షుడిగా ఉండి నిత్యం కార్యకర్తలకు నాయకులకు పార్టీ తరఫున ఎన్నో సేవలందిస్తున్న రామకృష్ణారెడ్డి అనారోగ్యం బారిన పడటం టిడిపి శ్రేణులుతమబాధను వ్యక్తం చేస్తున్నారు. మండల కన్వీనర్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## అన్నదా నం

**విశాలాంధ్ర-రాపూరు:**రాపూరు లోని మద్దుల మడుగు సమీపంలో వెలసి యున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు శ్రీ అ య్యప్ప దేవాలయంలో జూలై 20 తెది శనివారం నుండి మొదులుకోని ప్రతి శనివారం అన్న దాన కార్యక్రమం ప్రముఖ పారిశ్రామికవేత్త మండల అభివృద్ధికి అన్ని వర్గాలకు సేవ లందిస్తు,ఆలయాల నిర్మాణానికీ, ముందుండి ప్రోత్సహిస్తూన్న బండి వేణుగోపాల్ రెడ్డి వారి తాత అలయ స్థల దాతలలో బకరైన కీర్తిశెఘలు బండి శంకర్ రెడ్డి,అలయ నిర్మాణం లో దాతృత్వం వహించిన కీర్తిశెఘ లు బండి కృష్ణారెడ్డి,పిన తండ్రి అయిన కీర్తిశేషులు జయరాం రెడ్డిల జ్ఞాపకార్ధం .శనివారం నుండి ప్రతి శనివారం మధ్యాహ్నం బండి వేణు గోపాల్ రెడ్డి నెత్రుత్వంలో సొంత ని ధులతో అన్న దాన కార్యాక్రమమం అలయ పాలకవర్గ సభ్యులతో, కమిటి సభ్యులైన బండి వేంకట్రెడ్డి అద్వార్యాన నిర్వహించడం జరు గుతుంది.

### కేజీబీవీ పాఠశాలలకునూతన పాఠ్యాంశాలపై శిక్షణ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** కేజీబీవీ పాఠశాలలకు నూతన పాఠ్యాంశాలపైప్రయోగపూర్వక శిక్షణకార్యక్రమము.చెముడుగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ లోజిల్లాలో సమగ్ర శిక్ష తరఫున జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్య ల్యాబ్ ఇన్ ఏ బాక్స్ కార్యక్రమం లో భాగంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పాఠ్యాంశాలపై టీచర్స్ వర్క్ షాప్ ద్వారా 43 మంది సైన్స్, గణిత ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్స్ పాల్గొని ఆయా సబ్జక్ట్స్ పట్ల మరియు భోదన పద్ధతులను ప్రయోగ పూర్వకముగా నేర్చుకున్నారు.


FEDBANK FINANCIAL SERVICES LIMITED

**ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం.1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం.71ఎ, పొవై, పాస్పోలి, ముంబై-400087

**స్వాధీనత ప్రకటన**

**ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** అధీకృత అధికారియైన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2022) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత/తనఖాదారు/ సహ-రుణగ్రహీతలైన **(1) ఎం/ఎస్. పవన్ ట్రావెల్స్ (రుణగ్రహీత)** దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న **బి.పవన్ కళ్యాణ్ (2) శ్రీ బ్రహ్మాదేవి పవన్ కళ్యాణ్ తండ్రి రమనయ్య బ్రహ్మాదేవి (సహ-రుణగ్రహీత) (3) శ్రీ బ్రహ్మాదేవి హరికృష్ణ తండ్రి బ్రహ్మాదేవి రమనయ్య (సహ-రుణగ్రహీత) (4) బ్రహ్మాదేవి రమణయ్య తండ్రి నరసయ్య బ్రహ్మాదేవి (సహ-రుణగ్రహీత)** లకు నోటీసులో ప్రస్తావించిన మొత్తం బకాయి ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **24.04.2024** నాటికి **రూ.30,20,965/- (ముప్పైలక్షల ఇరవై వేల తొమ్మిది వందల అరవైఐదు రూపాయలు మాత్రమే)** లను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తేదీ : **25 ఏప్రిల్, 2024** న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. మరియు **తేదీ: 28 ఏప్రిల్, 2024**న వార్తాపత్రికలో ప్రచురించడమైనది. రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున దిగువ సంతకందారు నిబంధనల్లో తెలిపిన నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించిన ఆస్తిని **జూలై 17, 2024** న లాంఛనప్రాయంగా స్వాధీనపర్చుకొనడమైందని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/సహ-రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని మరియు ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు, ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీ ప్లస్ దానిపై అన్ని వ్యయాలు మరియు యాదృశ్చిక ఖర్చుల వగైరాలతో కలిసి **24.04.2024** నాటికి **రూ.30,20,965/- (ముప్పైలక్షల ఇరవై వేల తొమ్మిది వందల అరవైఐదు రూపాయలు మాత్రమే)** ల కొరకు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు సాధారణప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను తిరిగి పొందడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**షెడ్యూల్-ఎ- ఆస్తి వివరాలు**

**(ఎఫ్ఎఫ్ఎస్ఎల్‌కు తనఖా పెట్టిన స్థిర ఆస్తి యొక్క వివరాలు)**

ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, భుజ భుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు, భుజ భు. నెల్లూరు ఏరియా, సర్వే.నం.92/2, దక్షిణం పక్క 42.3 అంకణాల విస్తీర్ణపు భూమి, 25 అంకణాలు లేదా 200 చదరపు గజాలు. అసెస్‌మెంట్ నం.121, డి.నం.26/9/100, 530 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం, 58 చదరపు అడుగుల లెట్రిన్ మరియు బాత్‌రూమ్. హద్దులు: తూర్పు: బి.వెంకయ్య యొక్క భూమి మరియు రమణయ్య ఇల్లు, దక్షిణం: నజీర్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: బర్రి రామచంద్రయ్య మిగిలిన భూమి. ఈ సరిహద్దుల పరిధిలో 25 అంకణాల విస్తీర్ణం లేదా 588 చదరపు అడుగుల ఆర్‌సిసి పైకప్పులో 200 చదరపు గజాల ఖాళీ స్థలం లేదా అన్ని అనుభవ హక్కులతో ఈ ఇంటి తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, ర్యాక్స్, కిటికీలు.
శ్రీ బ్రహ్మాదేవి హరికృష్ణ సొంత ఆస్తి.

సం/-

ప్రదేశము : నెల్లూరు జిల్లా — అధీకృత అధికారి,

తేదీ : 17/07/2024 — ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్


## నారాయణ విద్యాసంస్థలు గుర్తింపును రద్దు చేయాలి

### - ఏఐఎస్ఎఫ్,పి డిఎస్‌యు, ఏఐఎస్బి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**విద్యార్థి జీవితాలతో చెలగాటలాడుతున్న నారాయణ విద్యాసంస్థలు గుర్తింపును రద్దు చేయాలిసంఘటన జరిగి 48 గంటలు జరుగుతున్న విచారణ చేపట్టని విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం విద్యార్థి సంఘాల నేతలు నెల్లూరు నగరంలోని రమేష్ రెడ్డి నగర్ లో నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జైధర్ అనే విద్యార్థి మనస్థాపానికి గురై బుధవారం నాడు ఇంటి వద్దనే ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల వద్దకు చేరుకొని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్, పిడిఎస్యు నాయకులు షారుక్, ఏఐఎస్బి నాయకులు వివిఎస్ చైతన్య మాట్లాడుతూ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రోజు పాఠశాలలో ఉపాధ్యాయులు కొట్టారని ఒత్తిడికి గురి చేస్తున్నారనిఆ విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యం వారిని విద్యార్థి సంఘాలు నిలదీయగా జరిగిన తప్పు వాస్తవమేనని ఆ ఉపాధ్యాయులని మేము తీసి వేయడం జరిగిందని పాఠశాల యాజమాన్యం వారు తెలియ జేయడం జరిగింది. ఉపాధ్యాయులను తీసివేయడం ఆ సమస్యకు పరిష్కారం కాదని ఆ తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సంఘటనపై తల్లిదండ్రులను విచారించగా దర్గా మిట్ట పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేశారని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులకు మద్దతుగా విద్యార్థిసంఘాలు పాఠశాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన తెలియజేసి నారాయణ ఒలంపియాడ్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఏడికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు శివం వర్మ,పిడిఎస్ నగర అధ్యక్షుడుఆశీర్వాదం,విద్యార్థి సంఘాల నాయకులు అక్షయ్, జాను, వసీం,నవీన్,అన్వర్ మస్తానదితరులు పాల్గొన్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రాల 50 సంవత్సరాల

## స్వర్ణోత్సవ వేడుకలు

**విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :** కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త డా. జి. ప్రసాద్ బాబు ఆద్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు రైతులు, రైతు మహిళలు, యువత మధ్యలో జరుపుకోవడం జరిగింది. దేశంలో మొట్టమొదటి కృషి విజ్ఞాన కేంద్రం 1974 సంవత్సరంలో పుదుచెర్రి లో ప్రారంబించబడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేవీకే లో వేడుకలు జరుపుకోవడం జరిగింది. 1974 లో ఒక కేవీకే తో ప్రారంబించబడి ప్రస్తుతం దేశంలో 740 కెవికెలు దాదాపు 10 కోట్లమంది రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ, ప్రదర్శనా క్షేత్రాలు, శిక్షణా కార్యక్రమాలు, విధాన ప్రదర్శనలు, రోగనిర్ధారణ సందర్శనల ద్వారా, వ్యవసాయంలో ఉపాది అవకాశాల కల్పన ద్వారా ఉత్పత్తి, ఉత్పాధకత ను పెంచి తద్వారా నికర ఆధాయన్ని పెంచడం జరిగిందని తెలియజేశారు. అలాగే కేవీకే కందుకూరు కూడా గత పది సంవత్సరాలలో అనేక మంది రైతులు, రైతుమహిళలకు నూతన వంగడాలు, నర్సరీ మొక్కలు, యంత్ర పరికరాలు ఇవ్వడం ద్వారా వారి ఆధాయాన్ని పెంచడం జరిగిందని తెలియజేశారు. కేవీకే ద్వారా లబ్ది పొందిన రైతుల అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమలో శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, డా. శ్రీరంగ, మాయాంక్, వివేక్ మరియు డా.నీహారిక పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియాలపై విద్యార్థులకు అవగాహన

**విశాలాంధ్ర-మర్రిపాడు:** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెంగ్యూ వ్యాధిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ తన సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గోపినాథ్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.డెంగు జ్వరం ప్లావి విరిడే కుటుంబానికి చెందిన ప్లావి వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్లను ఏడిస్ దోమలు ఒకరి నుండి ఒకరికిసంక్రమించి డెంగు జ్వరాన్ని వ్యాప్తి చేస్తాయని తెలిపారు.దోమలు ఎక్కువగా పగటి పుట కుట్టునని,ఈ దోమలు ఇంటి పరిసరాలలో పరిశరాలలోని మంచి నీటిలో నివాస స్థావరాన్ని ఏర్పాటు చేసుకుంటాయని ప్రతి ఒక్కరు డ్రై డే ఫ్రై డే ని పాటించి, దోమ లార్వా దశలోనే నివారించాలని అన్నారు. ముఖ్యంగా దోమ ఆవాస ప్రాంతాలలో పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పాత పనికి రాణి ఇనుప డబ్బాలు తదితర వాటిని ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి దేవి, హెచ్ ఈ ఓ కొండారెడ్డి, ఆరోగ్య సిబ్బంది, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ తప్పనిసరి:ఎంపిడివో

**విశాలాంధ్ర- ఉదయగిరి:** స్థానిక మండలంలోని సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి. ఈశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నేలటూరు సచివాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలకు సాయంత్రం 5 గంటలకు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయాను కూలంగా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమయాభావం పాటించని వారిపై వేటు తప్పదు అంటూ హెచ్చరించారు. అనంతరం సచివాలయ సిబ్బంది రిజిస్టర్లను, రికార్డులను పరిశీలించారు.

## వరుస చోరీలతో దొంగలు హల్చల్

### పోలీస్ స్టేషన్‌కు పరుగులు తీస్తున్న భాదితులు

**విశాలాంధ్ర -మర్రిపాడు:** మండల పరిధిలోని డీసీపల్లి గ్రామనికి చెందిన నాగులూరు పుల్లయ్యకు చెందిన 20 పందులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయారు. మండలంలో నాలుగు రోజులు గా పలు గ్రామాల్లో వరుసచోరీలతో దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. రొట్టెలపండుగ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ నందు తగినంత సిబ్బంది లేకపోవడంతో దొంగలు సులువైన అవకాశం గా మలుచుకున్నారు. చోరీకి గురైన భాదితులు పోలీస్ స్టేషన్‌కు పరుగులు పెడుతు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను భాదితులు

## పార్టీలో భాగస్వామ్యులు కండి

### జనసేన పార్టీ మండల అధ్యక్షురాలు ప్రమీల

**విశాలాంధ్ర -మర్రిపాడు:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరక క్రియాశీలక సభ్యత్వం నాల్గవ విడత కార్యక్రమాన్ని మర్రిపాడు మండల కేంద్రంలో జనసేన పార్టీ అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ కార్యకర్తలు,వారి కుటుంబాల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని,ఐతే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాత్రం క్రియాశీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రాణహాని కలిగితే ఐదు లక్షలు, గాయపడితేహాస్పిటల్ ఖర్చులకు 50 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గంటా అంజి చిన్నా జనసేన స్థానికులు వెంకట రమణ పద్మ నిర్మల పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్డు నిర్మించండి

**విశాలాంధ్ర- ఉదయగిరి:** ఉదయగిరి- బండగానిపల్లి మూడు కిలోమీటర్ల ఘాట్ రోడ్ ను నిర్మించాలని గ్రామ సమస్యల పరిష్కార సాధన కమిటీ నాయకులు కాకు వెంకటయ్య కోరారు శుక్రవారం మండల పరిధిలోని బండగానపల్లి రహదారిపై పల్లెల ప్రజలతో ఆయన కలిసి ఆందోళన చేపట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ అసంపూర్తిగా దర్శనమిస్తున్న బండగానిపల్లి ఘాట్ రోడ్డును స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తో కలిసి సందర్శించి ప్రమాదాలకు నిలయంగా మారింది ఘాట్ రోడ్ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. వెంటనే సంబంధిత అటవీ రెవెన్యూ అధికారులతో సంప్రదించి ఈ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వెళ్ళల్లు మార్పు చేసి విద్యుత్ ను అందించాలన్నారు. అలాగే ఆర్టీసీ డిఎం పల్లె ప్రాంతాలను సందర్శించి విద్యార్థులకు గ్రామస్తులకు అనుకూలంగా ఉండేలా ఆర్టీసీ పల్లే బస్సులను నడిపే విధంగా చూడాలనికోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టియు కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** నెల్లూరు జిల్లా ఎస్ టి యు కార్యవర్గ సమావేశం సీ పి ఐ కార్యాలయం నెల్లూరు నందు 21వ తేదీ అనగా ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగుతుంది అని జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు సాయి శ్రీనివాస్ గారు మల్లు రఘునాథ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ కే ధనంజయ నాయుడు , రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ గారు, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య హాజరగుదురు. కావున నెల్లూరు జిల్లాలో గల ఎస్ టి యు రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులు పాల్గొన వలసినదిగా ఎస్టియు నెల్లూరు జిల్లా పక్షాన కోరుతున్నాం.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ

**విశాలాంధ్ర- ఉదయగిరి:** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని డీసీహెచ్ అధికారి రమేశ్ నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక సిహెచ్ సి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పలు గదులను ఆయన పరిశీలించి పరిశుభ్రత ను పలు రికార్డులను హాజరు, రిజిస్టర్, ఓపి సేవలు పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యశాలలో వైద్యులందరూ అందుబాటులో ఉన్నారని తెలిపారు గైనకాలజిస్ట్ పంటి కంటి ఆర్థోపెటిక్ డాక్టర్లు ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు జనరల్ మెడిసిన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు సర్జన్ వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు వారిని త్వరలో నియమిస్తామని అన్నారు వైద్యశాలలో ఈసీజీ స్కానింగ్ కిడ్నీ లివర్ రక్త పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వైద్యశాలలో గుండెకు సంబంధించిన అత్యవసర సేవలు కూడా ప్రస్తుత డాక్టర్లు అందిస్తారన్నారు ఇప్పటికే నలుగురు గుండె వ్యాధికి సంబంధించిన వారిని 25 వేల రూపాయలు ఖర్చు చేసే ఇంజక్షన్ తో కాపాడామన్నారు. పాము కాటుకు గురైన వారికి సూది మందు అన్ని రకాల మందులు సిద్ధంగా ఉన్నాయన్నారు. వైద్య సిబ్బంది వైద్యశా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు రోగులతో మర్యాదగా నడుచుకోవాలని అన్నారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ వైద్యశాలను తనిఖీ చేశారని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదలకు వైద్యం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. డిప్యూటేషన్ లో వెళ్లిన వారి డిప్యూటేషన్లు క్యాన్సిల్ అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓ డాక్టర్ అనూష డాక్టర్ ఠాగూర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలో రోగులకు అన్నదానం

**విశాలాంధ్ర- ఉదయగిరి:** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు శుక్రవారం అన్నదానం చేశారు డి సి హెచ్ అధికారి రమేష్ నాథ్ చేతుల మీదుగా ఆహారాన్ని పంపిణీ చేయించారు ఉదయగిరి చారిటబుల్ ట్రస్ట్ సేవలను ఆయన కొనియాడారు కార్యక్రమం ట్రస్ట్ సభ్యులు షేక్ షఫీ అబిద్ ఆధ్వర్యంలో జరిగింది ప్రతి శుక్రవారం ఈ ఉచిత అన్నదాన కార్యక్రమ జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో డి టి ఓ డాక్టర్ అనూష డాక్టర్ ఠాగూర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం

**విశాలాంధ్ర-కావలి:** మత్స్యకారుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయానికి పెద్ద ఎత్తున మత్స్యకారులు విచ్చేసి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి లోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం అవుతుందన్నారు. హార్బర్ ప్రారంభంతో పాటు మత్స్యకారులకు బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకువెళ్ళవలసిన అవసరంలేకుండాఇక్కడే ఇకపై ఉపాధి లభిస్తుందన్నారు. తమిళనాడు జాలర్లు మన ప్రాంతానికి వచ్చి, మన సంపదను దోచుకుపోతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారులను కలిసి సమస్యలుతెలుపుదామని, మన మత్స్య సంపద దోచుకెళ్లకుండా చూడాలని కోరుదామని అన్నారుఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి శ్రీనివాసులు,కావలిరూరల్ సిఐశ్రీనివాసరావు,కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవులరామకృష్ణ, మత్స్యకారులు పాల్గొన్నారు.

# రొట్టెల పండగకుమూడో రోజు ప్రభంజనం

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటెత్తారు. శుక్రవారం సుమారు మూడు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వర్గంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. ఈ మూడు రోజుల్లో 6 లక్షలకు పైగా భక్తులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జేసీ సేదుమాధవన్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు

మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు తృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పోలీసు కంట్రోల్ రూం సేవలు

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 400 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు.

## పారిశుద్ధ్య సిబ్బంది సేవలు:

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

## భక్తులకు ఉచిత వైద్య సేవలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానోఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మూడో రోజు సుమారు 600 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య తెలిపారు. స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

## భక్తులందరికీ అన్నదానం:

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా, రెండోరోజు 80 వేలమంది కి, మూడో రోజు లక్ష మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

## పండుగలో మూడో రోజు రెడ్‌క్రాస్ సేవలు

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:** బార షాహిద్ దర్గా వద్ద రొట్టెల పండుగ సందర్భంగా దర్గా ప్రాంగణములో ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన శిబిరములో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ గత మూడు రోజులుగా 100 మంది రెడ్ క్రాస్ స్వచ్ఛంద సేవకుల సహకారములతో ప్రథమ చికిత్సా శిబిరము, అంబులెన్స్ సర్వీసెస్, యూత్ రెడ్ క్రాస్, విపత్తుల నివారణ కార్యక్రమములనుఅందిస్తున్నారు. కలక్టర్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ సూచనల మేరకు నెల్లూరు క్లబ్ నందు మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను మూడోరోజు శుక్రవారం రెడ్ క్రాస్ బ్లడ్సెంటర్ఆధ్వర్యములో నిర్వహించారు. ఈకార్యక్రమములో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ డా.టి.శ్రీరంజని ప్రథమ చికిత్సా నిపుణులు, రెడ్ క్రాస్ వాలంటీర్స్,రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాతకు శాకాంబరి అలంకారం

**విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :** ఆషాడ మాసం సందర్భంగా కందుకూరు పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శాకాంబరి అలంకారం వివిధ రకాలైన కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. అనంతరం ఆలయ అర్చకులు రాజస్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, గౌరవ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కాకాని

### పవన్ కళ్యాణ్ పేరు ఉచ్చరించే అర్హత నీకు లేదు

**విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు:** గిరిజన మహిళా సర్పంచి సంతకాలను ఫోర్జరీచేసిగ్రామాలకు గ్రామాలకు రావాల్సిన కోట్లాది నిధులు దుర్వినియోగం చేశారంటూ పవన్ కళ్యాణ్కి గిరిజన మహిళా సర్పంచి లేఖపై స్పందిస్తూ జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం గునుకుల కిషోర్ విలేకరులతో మాట్లాడుతూ నేనే గెలవాలి అని కాక అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అందరం కలిసి పనిచేయాలని పవన్ కళ్యాణ్ కోరుతుంటేగిరిజన మహిళాసర్పంచితనసంతకాలను ఫోర్జరీ చేశారని పవన్ కళ్యాణ్ కి ఫిర్యాదు ఫిర్యాదు చేశారు.ముందు వీటి పై స్పందించండి కాకాని. వైయస్సార్సీపి పార్టీలో తొమ్మిది నెలల కిందట తప్పిపోయిన మహిళను తొమ్మిది రోజుల్లో చేదించారు. ఈటీవల జరిగిన మానభంగం కేసులో దోషులు కూడా మైనర్లు అవ్వడంతో వారి విషయంలో చట్టం ఏ విధంగా చెప్తుందో చూసి శిక్షణ అమలుపరచండి అని చెప్పిన పవన్ కళ్యాణ్ గురించి మీరు మాట్లాడే విధానం మీ చేష్టలు విడ్డూరంగా ఉన్నాయి. ఐదు సంవత్సరాల దరిద్రపు వైసిపీ పరిపాలనలో ఉమెన్ ట్రాఫికింగ్ పెరిగిపోయింది ఆడపిల్ల అదృశ్యం కేసులు 30000 పై దాటాయి ఆడపిల్లలను తాకాలంటే భయపడేటట్టు చట్టాలు తీసుకొస్తానని చెప్పినపవన్ కళ్యాణ్. ప్రజా ప్రభుత్వం ఏర్పడి కేవలం 60 రోజులు కూడా దాటలేదు కచ్చితంగా కూడా ఆడబిడ్డల విషయంలో ఇప్పుడున్న శిక్షలు సరిపోవు మరింత కఠినంగా అమలయ్యే విధంగా ఉండాలన్నారు మా నాయకుడు మీ ఫోర్జరీ వైసీపీ ప్రభుత్వంలోజరిగినదుర్మార్గాల గురించి జవాబివ్వండ. మీరు చేసిన దుర్మార్గ పనులన్నీ కూడా ప్రజలకు ఇంకా గుర్తున్నాయి వాటిని కూడా మీరు సమాధానం ఇవ్వాలి ప్రజలకు కల్తీ మద్యం అమ్మిన విషయంలో గానీ కోర్టులో ఫైల్ మిస్సింగ్ అయిన విషయంలో కానీ మొన్న అక్రమ మైనింగ్ లో అడ్డుపడినప్రజాప్రతినిధులపైఎవరితో అయితే అడ్డు పడ్డావు అవన్నీకూడా ప్రజలు గమనించి మీకు సరైన బుద్ధి చెప్పారు.పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత స్థాయి రెండు మీకు లేవు మరొక్కసారి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే ఖబడ్దార్.జనసైనికులు తిరుగుబాటుకు నియోజకవర్గం వదిలి పారిపోవాల్సి వస్తుం ఈసమావేశంలోజనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,కృష్ణారెడ్డి ఏటూరి రవికుమార్, కాకు మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దర్గా అభివృద్ధికి 5కోట్లు మంజూరు చేసిన సీఎం: మంత్రి ఆనం

**విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:**నెల్లూరు బారాషహీద్ దర్గాను మరింతఅభివృద్ధి చేయాడానికి ప్రభుత్వంచర్యలుతీసుకుంటుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి వెల్లడించారు.శుక్రవారం రొట్టెల పండగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో భక్తులతో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరులో జరిగే రొట్టెల పండుగను రాబోయే రోజుల్లో అంతర్జాతీయ పండుగగా ప్రకటించడానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. దర్గాను అభివృద్ధి చేయడానికి ఐదు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశామన్నారు. బారాషహిద్ దర్గాను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 2014 సంవత్సరంలో 20 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.కానీ గత ప్రభుత్వం 4.5కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. మిగిలిన 14కోట్లరూపాయల పనులను చేయకుండా గత గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల నిధులు వెనక్కి వెళ్లాయాన్నారు.రాష్ట్రం సుభిక్షం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో రొట్టెలను స్వర్ణాల చెరువులో తీసుకున్నారన్నారు. బారాషహిద్ దర్గాను రాబోయే రోజుల్లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం శ్రీధర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి,దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ భాష, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## అదానీ ఫౌండేషన్ సిఈఓ కృష్ణపట్నం సందర్శన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: అదానీ ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్. అభిషేక్ లఖ్టాకియా, సదరన్ రీజియన్ హెడ్ డాక్టర్ అనిల్ బాలకృష్ణన్‌తో కలిసి అదానీ ఫౌండేషన్‌కు చెందిన కృష్ణపట్నం సైట్‌కు శుక్రవారం పర్యటించారు ఈ పర్యటనలో ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో చేసినపనులనుఆయన పరిశీలించారు కృష్ణపట్నం గ్రామ పంచాయితీలోని రామ్‌నగర్, ఆర్మాట్‌పాలెం కృష్ణపట్నం గ్రామాలలో డాక్టర్ అభిషేక్ లఖటకియా డాక్టర్ అనిల్ బాలకృష్ణన్ వాటర్ ప్లాంట్ సౌకర్యాలను సందర్శించి వారిద్దరూ నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు అనంతరం కాపులతో మాట్లాడి వారికి కావలసిన సౌకర్యాలను తెలుసుకున్నారు అనంతరం అదానీ ఫౌండేషన్విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సరఫరా చేయడానికి మహిళా బృందం నిర్వహిస్తున్న సెంట్రల్ కిచెన్‌ను డాక్టర్ అభిషేక్ లఖటాకియాతో కలిసి డాక్టర్ అనిల్ బాలకృష్ణన్ ప్రారంభించసారు. అలాగే ముత్తుకూరులోని అదానీ విద్యా మందిర్, పాఠశాలను సందర్శించారు, అక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ జె శ్రీనివాస్ రావు అదానీ జూనియర్ కళాశాల డాక్టర్ అభిషేక్ మరియు డాక్టర్ అనిల్‌లను పాఠశాలను పరిశీలించి పాఠశాల తీరు బాగుందని అభినందించారు. పాఠశాలల విద్యార్థులతో వారు ముచ్చటించారు. పాఠశాలలో, విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు %ూఖూా% యొక్కపునరావాసపునరావాసకాలనీలకాపులతోసంభాషించారు.అలాగే ‌ా ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ఆర్వో వాటర్ ప్లాంట్ సౌకర్యాన్ని, అంగన్‌వాడీ సెంటర్ అదానీ చికిత్సాశాలను వారు సందర్శించారు. అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఆదాని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు వారు పరిశీలించారు ఈ పర్యటనలో భాగంగా అదానీవర ల్డ్స్కూల్‌ను వారు సందర్శించారు, వరల్డ్ స్కూల్ ప్రాధాన్యతను ప్రిన్సిపల్ సీరియల్ సత్యనారాయణ వారికి వివరించారు ఈ కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈవో జగదీష్ పటేల్ రాజేష్ రంజన్ వేణుగోపాల్ జి వేణుగోపాల్ కే మృత్యుంజయ రామ్ వెంకటేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## యూనియన్లు కార్మికుల మధ్య చిచ్చు పెట్టకూడదు

**విశాలాంధ్ర- ముత్తుకూరు:** యూనియన్లు అనేవి కార్మికులకు కార్మికులకు మధ్య, యాజమాన్యాలకు కార్మికులకు మధ్య సమస్యలు తలెత్తినప్పుడు పరిష్కరించాల్సింది పోయి, కార్మికుల మధ్య చిచ్చు పెట్టడం తగదని కృష్ణపట్నం పోర్టు వోల్వా డ్రైవర్స్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని హొటల్లో వోల్వా డ్రైవర్లు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన కృష్ణపట్నం పోర్టులో వ్యక్తిగత విషయాల్లో తోటి డ్రైవర్ అయినా సూర్యనారాయణ ఇతర వోల్వా డ్రైవర్లతో గొడవ పడడం జరిగిందన్నారు. ఈ గొడవలు కేవలం సూర్యనారాయణ కు తోటి కార్మికుడుకి మధ్య తోపులాట జరిగింది. దీంతో సూర్యనారాయణ మండల కేంద్రంలోని యూనియన్ నాయకులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడని తెలిపారు. గొడవ జరిగిన తర్వాత డ్రైవర్లందరూ ఎవరి డ్యూటీలకు వారు వెళ్లడం జరిగిందన్నారు. అయితే రెండు గంటల తర్వాత సూర్యనారాయణ తనకు ఉందని స్థానిక సివిఆర్ హాస్పిటల్ కి వెళ్లడంతో స్థానిక వైద్యులు పరీక్షించి ఎలాంటి సమస్య లేదని చెప్పినా వినకుండా నెల్లూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో కార్మిక నాయకులు చేర్చడం జరిగిందన్నారు. హాస్పిటల్లో వైద్యులు సూర్యనారాయణకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని వైద్య పరీక్షలు నిర్వహించి చెప్పడం జరిగిందన్నారు. ఈ మేరకు రిపోర్టులను కూడా విలేకరులకు చూపించడం జరిగింది. తాము వాళ్ళ యూనియన్ లో చేరలేదన్న నెపంతో కార్మిక నాయకులు చిన్న సమస్యను పెద్దదిగా చేసి చూపించారని ఇలాంటి వి చేయడం కార్మిక నాయకులకు తగదని వారు తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయితే కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం తమను ఉద్యోగాల నుండి తొలగించే అవకాశం ఉందని, అలా బెదిరించి తమను యూనియన్లలో చేర్చుకోవాలన్న దురుద్దేశంతో కార్మిక నాయకులు తమ మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వోల్వాక్ కార్మికులు సురేష్, ఎల్ల సిరి రాంబాబు, నరేంద్ర, యాదగిరి, జనార్ధన్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌ను చూశారా?

**విశాలాంధ్ర-జలదంకి:** జలదంకి ఆర్టీసీ బస్టాండ్ ను ఎప్పుడన్నా పరిశీలించారా? ఆర్టీసీ బస్టాండ్ ను చూశారా అంటూ జలదంకి మండల కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ ఆర్టీసీ అధికారిని ప్రశ్నించారు. ఊహించని ప్రశ్నకు ఏమి సమాధానం చెప్పాలో తెలియక ఆ అధికారి కంగు తిన్నారు. ఏమి చెప్పాలో తెలియక అధికారి నీళ్లు నమిలారు.ఈ సన్నివేశం బుధవారం జరిగిన మండల సమావేశంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన జలదంకి ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులు ఉండేందుకు వీలు లేకుండా దుర్గంధం వెదజల్లుతూ ఉంటుంది. ఆక్రమణలు ఒకవైపు ఆపరిశు భ్రత మరోవైపు ఉండడంతో జలదంకి నుంచి వెళ్లే ప్రయాణికులు ఆ షాపు పంచలోనో, ఈ షాపు పంచలోనో ,లేక రోడ్డుపైనో బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తుంది. నిత్యం ఎన్నో వేలమంది పలు గ్రామాల నుంచి వచ్చే ప్రయాణికులు బస్సుల కోసం ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వస్తూ, పోతూ ఉంటారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలానికి ఆర్టీసీ అధికారులు వేలంపాట నిర్వహించి షాపులకు అద్దెకు ఇచ్చారు. అద్దెలైతే వసూలు చేస్తున్నారు కానీ ఆర్టీసీ బస్టాండ్ ఆలనా పాలనా పట్టించుకోక గాలికి వదిలేసారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోవటం లేదని విమర్శలు ప్రజలలో నెలకొన్నాయి. ఈ క్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మండల సమావేశానికి వచ్చిన ఆర్టీసీ అధికారిని నిలదీశారు. ప్రతి సమావేశంలో ఈ విషయంపై ఆర్టీసీ అధికారికి చెబుతున్నామని, ఒక్కో సమావేశంలో ఒక్కొక్కరు వస్తున్నారని, ఉన్నత స్థాయి అధికారులైన కావలి ఆర్టీసీ డిఎం కానీ, ఆ స్థాయి అధికారులు ఎవ్వరు హాజరు కావడంలేదని అన్నారు.